భక్తిశ్రద్ధలతో ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన

- పూజలు చేసిన మాజీ ఎమ్మెల్యే ఆల

చండీహోమంలో పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

ధ్వజస్తంభాన్ని ప్రతిష్ఠిస్తున్న భక్తులు

భూత్పూర్, డిసెంబర్ 8 : పట్టణంలోని ఆజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో ఆదివారం ధ్వజస్తంభం, బొడ్రాయి, కోట వైఖమ్మ, పోచమ్మతల్లి, పోతురా జు విగ్రహం, మునిరంగస్వామి ఆలయ ప్రాంగణంలో ధ్వజస్తంభ ప్రతి ష్ఠాపన కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ దంపతులు ప్రత్యేక పూజలను చేపట్టారు. భక్తులు పెద్దఎత్తున గోవింద నామస్మరణ చేస్తూ ధ్వజస్తం భాన్ని ఎత్తారు. అనంతరం పోచమ్మతల్లికి బోనాల ను ఊరేగింపు తీసు కెళ్లారు. వేడుకల్లో ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, మాజీ ఎంపీపీలు సత్తూర్ చంద్రశేఖర్‌గౌడ్, సత్తూర్ సుకన్య నారాయణగౌడ్, మాజీ సర్పంచ్ శోభారత్నం, ఉత్సవ కమిటీ సభ్యులు సుదర్శన్‌రెడ్డి, అశో క్‌గౌడ్, మురళీధర్‌గౌడ్, బోరింగ్ నర్సిం హులు, బ్రహ్మయ్య, వెంకట్రాజు, గోవర్ధన్, విజయ్ ఉన్నారు.

చిట్టెం రామ్మోహన్‌రెడ్డి ప్రత్యేక పూజలు

కాన్‌దొడ్డిలో పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

కృష్ణ, డిసెంబర్ 8 : మండలంలోని ఖాన్ దొడ్డిలో గ్రామ దేవత తాయమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేపట్టారు. కార్యక్రమంలో పీఏసీసీఎస్ చైర్మన్ వెంక టేశ్‌రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ నర్సింహగౌడ్, బీఆర్ఎస్ పట్ట ణాధ్యక్షుడు చిన్న హన్మంతు, మాజీ సర్పంచ్ జయలక్ష్మి, తిమ్మయ్య, శివప్ప, నర్సిం హేశ్‌రెడ్డి, ఈశ్వర్‌యాదవ్, అశోక్‌గౌడ్, సాగర్, ఆనంద్, రాజు తదితరులు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ఠాపనకు ఆహ్వానం..

ఊట్కూర్, డిసెంబర్ 8 : మండల కేంద్రంలోని గోశాల హనుమాన్ ఆలయంలో ఈనెల 11,12 తేదీల్లో నిర్వహించే విగ్రహ ప్రతిష్ఠాపన, పూజా కార్యక్రమానికి హాజరు కావాలని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డికి ఆలయ కమిటీ సభ్యులు ఆదివారం ఆహ్వాన పత్రికను అందజేశారు. ఎమ్మె ల్యేగా తన హయాంలో ప్రారం భించిన ఆలయ పునర్నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయడంపై కమిటీ సభ్యులను ఆయన అభినందించారు.

అభివృద్ధి పనులు వేగిరం చేయాలి

- ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

భూత్పూర్, డిసెంబర్ 8 : అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని కరివెన, వెల్కిచర్ల, చౌలతండాల్లో ఆయన పర్యటించారు. కరివెనలో అంగన్‌వాడీ కేంద్రం, చౌలతం డాలో గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీవో శ్రీదేవి, మాజీ ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు..

దేవరకద్ర, డిసెంబర్ 8 : నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అన్నారు. అదివారం ఓబులాయపల్లిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించి నమూనాను పరిశీలించారు. నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లు మొదటి విడుతలో మంజూరు కావడం జరిగిందని, లబ్ధిదారులను గుర్తించి మంజూరు చేస్తామన్నారు. అనంతరం దేవరకద్రలో ఫిజియో థెరపీ క్లినిక్ కేంద్రాన్ని ప్రారం భించారు.

అంగన్‌వాడీ కేంద్రానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

ఘనంగా బోధి దినోత్సవం

జడ్చర్ల, డిసెంబర్ 8 : జడ్చర్లలోని బీఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళా శాలలోని తెలంగాణ బొటానికల్ గార్డెన్‌లో బోధి దినోత్సవాన్ని ఆదివారం నిర్వహించారు. ప్రపంచానికి శాంతిని బోధించిన గౌతమ బుద్ధునికి రావి చెట్టు కింద జ్ఞానోదయం పొందిన రోజును బోధి దినోత్సవంగా పాటించడం జరుగుతుంది. గార్డెన్‌లోని బుద్ధ విగ్రహానికి పూలమాలలు వేశారు. బుద్ధుడి బోధనల ద్వారా మత్రమే సాధ్యమని గార్డెన్ సమన్వయకర్త సదాశివయ్య తెలిపారు.

బుద్ధ విగ్రహానికి పూలమాలలు వేసి పూజలు చేస్తున్న విద్యార్థులు

మూలకు చేరిన ఫర్నీచర్

మాగనూరు, డిసెంబర్ 8 : మాగనూరు మండలంలోని భైరంపల్లి పాఠశాలలోని తరగతి గదిలో విద్యార్థుల కోసం ఉపయోగించాల్సిన మన ఊరు-మనబడి పాఠశాల ఫర్నీచర్ అధికారులు, ఉపాధ్యాయుల నిర్లక్ష్యం కారణంగా వృథాగా నిరుపయోగంగా మారినట్లు విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో విద్యార్థులు నేలపై కాకుండా డబుల్ డెస్క్ బెంచీలపై కూర్చోవాలని సామగ్రిని పంపిణీ చేశారు. కాగా, పంపిణీ చేసిన ఫర్నీచర్‌ను అలాగే మూలకు పడేయడంతో నిరుపయోగంగా మారింది.

ఇప్పటికైనా అధికారులు స్పందించి విద్యార్థులకు ఉపయోగపడేలా వినియోగించాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

భైరంపల్లి పాఠశాలలో నిరుపయోగంగా ఉన్న డబుల్ డెస్క్ బెంచీలు

జోరుగా అక్రమ ఇసుక రవాణా

- పట్టించుకోని పోలీసు, రెవెన్యూ అధికారులు

మాగనూరు, డిసెంబర్ 8 : మండలంలోని పెద్దవాగు పరివాహక ప్రాంతాల్లో రాత్రి వేళల్లో అక్రమ ఇసుక రవాణా జోరుగా కొనసాగుతున్నది. మండల కేంద్రంతోపాటు మందిపల్లి, గజరం దొడ్డి, అడవిస త్యారం, పెగడబండ గ్రామాలకు ఆను కొని ఉన్న పెద్ద వాగులో నిత్యం అక్రమ ఇసుక రవాణా చేస్తున్నారు. మందిపల్లి, చిట్యాల గ్రామాలకు చెందిన కొందరు అక్రమార్కులు నిత్యం రాత్రి వేళలో ట్రాక్టర్ల ద్వారా అక్రమ ఇసుక తరలిస్తూ ఒక్కో ట్రాక్టర్‌కు రూ.5వేల వరకు దండు కుంటున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై పోలీసులు, అధికారులకు తెలిసినా అటు వైపు కన్నెత్తి కూడా చూడక పోవడం పలు అనుమానాలు తావిస్తున్నదన్నారు. ఇసుకాసురులు పోలీసుల కనుసన్నల్లోనే అక్రమాలకు పాల్పడుతున్నారని, ఒకవేళ పోలీసులు పట్టుకెళ్లినా ట్రాక్టర్లను పోలీస్‌స్టే షన్‌కు చేర కుండా మధ్యలోనే మక్తల్ చెందిన ఓ ప్రజాప్రతినిధి, బడా నాయ కుడి ఫోన్ ద్వారా ట్రాక్టర్లను విడిపిస్తున్నట్లు విశ్వస నీయ వర్గాల ద్వారా తెలుస్తున్నది. ఇప్ప టికైనా అధికారులు స్పందించి ఇసుక అక్రమ రవాణాకు పాల్పడకుండా కఠిన చర్యలు తీసు కోవాలని

చిట్యాల వాగులో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ (ఫైల్)

ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై ఇన్‌చార్జి తాసీల్దార్ సురేశ్‌కుమార్‌ను వివరణ కోరగా, నిఘా ఏర్పాటు చేసి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

నారాయణపేట, డిసెంబర్ 8 : సైబర్ నేరలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ యోగేశ్‌గౌతమ్ ఆదివారం ప్రకటనలో తెలిపారు. అధిక లాభాలకు ఆశపడి ఆన్‌లైన్‌లో పెట్టుబడి పెట్టరాదన్నారు. ఆన్ లైన్ యాప్స్ ద్వారా లోన్ తీసు కోరాదన్నారు. సైబర్ నేరాలకు గురైతే 1930 లేదా డయల్ 100కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు.

మార్మోగిన అయ్యప్ప నామస్మరణ

జడ్చర్లలో పడిపూజను నిర్వహిస్తున్న భక్తులు

జడ్చర్ల, డిసెంబర్ 8 : జడ్చర్ల మున్సిపాలిటీలోని రంగారావు తోటలోని బాదేపల్లి శంకర్ బాబు, రంజిత్‌బాబు ఇంటి వద్ద అయ్యప్పస్వామి పడి పూజను ఆదివారం నిర్వహించారు. మాలా ధారణ ధరించిన భక్తులు భజనలతోపాటు భక్తి పాటలు ఆలపించారు.

అయ్యప్పస్వాములకు సన్మానం

పాలమూరు, డిసెంబర్ 8 : శబరిమల యాత్రకు వెళ్తున్న స్వాములను సన్మానించినట్లు అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి అధ్య క్షుడు నరేందర్ అన్నారు. ఆదివారం అశోక్ చౌరస్తాలో అమావాస్య అన్నదాన మండపం నుంచి రేణుకా ఎల్లమ్మతల్లి ఆలయానికి పాదయాత్రగా వచ్చి అయ్యప్పస్వా ములు అమ్మవారి దర్శనం చేసుకున్నారు.

అయ్యప్ప భక్తులను సన్మానిస్తున్న ప్రచార సమితి అధ్యక్షుడు సీమ నరేందర్

అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి భూమిపూజ

హన్వాడ, డిసెంబర్ 8 : మండలంలోని టంకరలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహ నిర్మాణం కోసం దళిత సంఘాల నాయకులు ఆదివారం భూమిపూజ చేశారు. కార్యక్రమంలో నాయకులు కృష్ణయ్య, జహంగీర్, బాలయ్య, చంద్రయ్య, రాములు, ఆంజ నేయులు, నర్సిం హులు, శ్రీనివాసులు, రాజు, వెంకటయ్య పాల్గొన్నారు.

బాధితుడికి పరామర్శ

ఆంజనేయులుగౌడ్‌ను పరామర్శిస్తున్న మాజీ జెడ్పీటీసీ నల్లమద్ది రాజశేఖర్‌రెడ్డి

మూసాపేట(అడ్డాకుల), డిసెంబర్ 8 : మండలంలోని శాఖాపూర్‌కు చెందిన మాజీ వార్డు సభ్యురాలు కళావతి భర్త బీఆర్ఎస్ నాయకుడు ఆంజనేయులుగౌడ్ అనారోగ్యంతో బాధపడుతూ జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ దవా ఖానలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న అడ్డాకుల మాజీ జెడ్పీటీసీ రాజ శేఖర్‌రెడ్డి దవాఖానకు వెళ్లి బాధితుడిని పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిపై వైద్యులతో మాట్లాడి తెలుసుకున్నారు. మాజీ జెడ్పీటీసీ వెంట విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

సౌత్ ఇండియా కరాటే పోటీల్లో ప్రతిభ

మెడల్స్ అందుకుంటున్న విద్యార్థులు

మహబూ బ్‌నగర్ అర్బన్, డిసెంబర్ 8 : ఆంధ్రప్రదేశ్ జిల్లా కర్నూల్‌లో జరిగిన ఫోర్త్ సౌత్ ఇండియా కరాటే చాంపియన్ పోటీల్లో మహబూబ్‌నగర్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా విద్యార్థులు పతకాలు సాధించారు. అండర్-12,14 కటాస్ విభాగంలో హారిక, చరణ్ మొదటి బహుమతి సాధించగా, అండర్-8,12 కటాస్ విభాగంలో సాయిచరణ్, వరుణ్‌కుమార్ ద్వితీయ బహుమతులు సాధించినట్లు కరాటే మాస్టర్ వెంకటేశ్ తెలిపారు.

మార్షల్ ఆర్ట్స్‌లో..

హైదరాబా డ్‌లోని యూసు ఫ్‌గూడ కోట్ల విజయ భాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో ఆదివారం నిర్వ హించిన మార్షల్ ఆర్ట్స్ ఓపెన్ చాం పియన్ షిప్‌లో జిల్లాకు చెందిన కింగ్ షోటోకాన్ కరాటే అకాడమీ విద్యార్థులు ప్రతిభచాటారని ఫౌండర్ జహంగీర్ పాషా ఖాద్రీ తెలిపారు. 7 బంగారు పతకాలు, 6 రజితం, 8 కాంస్య పతకాలు సాధించారన్నారు. ప్రతిభ కనబర్చిన వి ద్యార్థులను హజ్రత్ మౌలానా సయ్యద్ ఆలేమహ్మద్ షబ్బీర్ పాషా ఖాద్రీ, చార్మినార్ ఎమ్మెల్యే మీర్ జుల్ఫీకర్‌అలీ, మహ్మ ద్‌ముల్లాన్, అహ్మదా ఖాన్ అభినందించారు. కార్య క్రమంలో సీనియర్ కరాటే మాస్టర్ తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

మార్షల్‌ఆర్ట్స్ ఓపెన్ చాంపియన్‌షిప్‌లో పతకాలు సాధించిన షోటోకాన్ కరాటే అకాడమీ విద్యార్థులు

రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీలకు ఎంపిక

రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలకు ఎంపికైన గురుకుల విద్యార్థులు

ధన్వాడ, డిసెంబర్ 8 : ఈనెల 9 నుంచి 11 వ తేదీ వరకు కరీంనగర్ జిల్లా కొత్తపల్లిలో నిర్వహించే ఎస్‌జీఎఫ్ రాష్ట్ర స్థాయి నెట్‌బాల్ పోటీలకు స్థానిక కొండా పూల్ గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. అశోక్ రాథోడ్, అరవింద్ నాయక్, చరణ్, రాకేశ్, బాలరాజు, శ్రీశాంత్, శివ, బాలకృష్ణ ఎంపిక కాగా, వీరిని ప్రిన్సిపాల్ రాజారాం, అధ్యాపకులు అభినందించారు.

వ్యవసాయ మార్కెట్ సమస్యల పరిష్కారానికి కృషి

వ్యాపారులతో మాట్లాడుతున్న చైర్మన్ హరలింగం

నవాబ్‌పేట, డిసెంబర్ 8 : వ్యవసాయ మార్కెట్ యార్డులో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చైర్మన్ హరలింగం పేర్కొన్నారు. నవాబ్‌పేట వ్యవసాయ మార్కెట్‌ను ఆదివారం ఆయన పరి శీలించారు. ఈ సందర్భంగా మార్కెట్‌కు రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని పరి శీలించారు. రైతులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వ్యాపారులతో మాట్లాడారు. మార్కెట్‌లో దశా బ్దాల కిందట నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్నదని, తొలగించి కొత్త కాంప్లెక్స్ నిర్మాణం చేప ట్టేందుకు చర్యలు తీసుకుంటానని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మరిన్ని షెడ్లు నిర్మించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ తుల్సీరా మ్‌నాయక్, మార్కెట్ కార్యదర్శి రమేశ్‌కుమార్, వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.

లయన్ నటరాజ్‌కు జాతీయ అవార్డు

మహ బూబ్‌నగర్, డిసెంబర్ 8 : అత్యధిక సార్లు రక్తదానం చేసి రక్తదాతగా పేరొందిన రెడ్‌క్రాస్ చైర్మన్ లయన్ నటరా జ్‌కు జాతీయ స్థాయి అవార్డు లభించింది. త్యాగబ్లడ్ డొనేషన్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛంద రక్తదానంపై ఒడిస్సా రాష్ట్రం(బుర్లా నంబల్ పూర్)లో రెండు రోజులపాటు జరిగిన జాతీయ కాన్ఫరెన్స్ ముగింపు సందర్భంగా జాతీయ స్థాయిలో అత్యధిక సార్లు రక్తదానం చేసిన లయన్ నటరాజ్‌కు జాతీయ అవార్డును ప్రదానం చేశారు. సంబల్‌పూర్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ భూషణ్ మిశ్రా, ప్రొఫెసర్ బాబా గ్రహీరధ్, త్యాగ ఆర్గనైజేషన్ అధ్య క్షుడు దుర్గాపాదిల చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు.

జాతీయ అవార్డును అందుకుంటున్న నటరాజ్

తవ్వారు.. వదిలేశారు..

- ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రయాణికులు

మద్దూర్ (కొత్తపల్లి), డిసెంబర్ 8 : రోడ్డు వైడింగ్ పనుల కోసం ఇరువైపులా గుంతలు తీసి వది లేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గుర వుతున్నారు. మద్దూర్ పట్ట ణానికి ప్రతి రోజూ ఎంతో మంది వచ్చిపోతూ ఉంటారు. అలాంటి రద్దీ ప్రదేశంలో రోడ్డు వైడింగ్ కోసం ఇరువైపులా తవ్వి వదిలేయడంతో వాహనదారులు, పాదచారులు అనేక అవస్థలు పడుతున్నారు. ఫోర్ వీలర్ బండ్లు ఎదురెదురుగా వస్తే సైడ్ ఇచ్చే పరిస్థితి లేదని స్థానికులు వాపోతున్నారు. అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేక పోయిందని తెలిపారు. పనులు నత్తనకడకన సాగుతుండడం తోనే సమస్యలు ఎదురవుతున్నాయని, ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే సమస్యలు పరిష్కరించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

కాలయాపన చేస్తున్నారు..

రోడ్డు సమస్యపై అధికారులకు పలుమార్లు చెప్పినా పట్టించుకోవడం లేదు. సీఎం ఇలాకాలో ఇంత నిర్లక్ష్యంగా పనులు చేపట్టడం విడ్డూరంగా ఉంది. నిత్యం వాహనదారులు, పాదచారులు అనేక ఇబ్బందులకు గుర వుతున్నారు. ఇప్పటికైనా అధికారులు నిద్రమత్తు వీడి అసం పూర్తిగా ఉన్న రోడ్డు వైడింగ్ పనులు పూర్తి చేయాలి. లేదంటే ధర్నా చేపడుతాం.

–గోపాల్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు, మద్దూరు

అసంపూర్తిగా ఉన్న రోడ్డు

గోపుర నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

గోపురం నిర్మాణానికి భూమిపూజ

జడ్చర్ల, డిసెంబర్ 8 : జడ్చర్ల లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద గాలి గోపురం నిర్మించడానికి ఆదివారం జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పుష్పలత, వైస్‌చైర్‌పర్సన్ సారిక, ఆలయ ధర్మకర్త భీంసేన్‌శర్మ, సుదీంద్ర, వెంక ట్‌శ్వర్ రెడ్డి, విజయకుమార్, రాజు తదితరులు ఉన్నారు.

నేడు మిషన్ భగీరథ నీటి సరఫరా బంద్

నారాయణపేట/దేవరకద్ర/మక్తల్, డిసెంబర్ 8 : నారాయణపేట జిల్లా మరికల్ సమీపంలోని కొత్త తండా వద్ద మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీ కారణంగా 24గంటల పాటు మిషన్ భగీరథ నీటి సర ఫరా నిలిపివేసున్నట్లు గ్రిడ్ డివిజన్ కార్యనిర్వహక అధికారి వెంక ట్‌రెడ్డి ఆదివారం ప్రకటనలో తెలిపారు. కొత్త పైపులు వేసేందుకు 24 గంటల సమయం పడుతుందని, దీంతో మన్యం కొండ నీటి శుద్ధి కేంద్రం నుంచినీటి సరఫరా అయ్యే దేవరకద్ర, కొంకుంట్ల, చిన్నచింతకుంట, నర్వ, ఊట్కూర్, నారాయ ణపేట, దామర గిద్ద మండలాల్లో పూర్తిగా, కొంకుంట్ల, చిన్నచింతకుంట, మక్తల్, ధన్వాడ మండ లాల్లో పాక్షికంగా, మక్తల్, నారాయణపేట మున్సిపాలి టీల్లో పూర్తిగా నీటి సర ఫరా బంద్ ఉంటుందన్నారు. 245 గ్రామాల్లో నీటి పర ఫరా నిలి పివేస్తున్నట్లు తెలిపారు.

సార్వత్రిక పాఠశాలలో అడ్మిషన్లు

మక్తల్, డిసెంబర్ 8 : సార్వత్రిక పాఠశాలలో అడ్మిషన్లు ఈనెల 11వ తేదీ వరకు కొనసాగుతాయని మండల విద్యాధికారి అనిల్‌గౌడ్ ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. దూర విద్య ద్వారా పదో తరగతి, ఇంటర్మీడియెట్ చదవాలనుకునే అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాలని సూచించారు. ఆసక్తి గల అభ్యర్థులు డిసెంబర్ 11వ తేదీలోగా అడ్మి షన్లు పొందవచ్చునన్నారు. సమాచారం కోసం 94942 70940 ఫోన్ నెంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

సమ సమాజ స్థాపనే ఆర్ఎస్ఎస్ లక్ష్యం

నారాయణపేట రూరల్, డిసెంబర్ 8 : సమసమాజ స్థాపనే ఆర్ఎస్ఎస్ లక్ష్యమని విభాగ కార్యవహక రాము అన్నారు. ఆదివారం మండలంలోని శ్యాసన్‌పల్లిలో ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వ హించారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో హైందవ సంస్కృతిపై ముప్పేట దాడి జరు గుతున్నదని, ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలన్నారు.

ఆశవర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

మాగనూరు, డిసెంబర్ 8 : ఆశవర్కర్ల సమస్యలపై డిసెంబర్ 10వ తేదీన నిర్వహించనున్న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఆంజనేయులు పిలు పునిచ్చారు. మండల కేంద్రంలో ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆశవర్కర్లకు రెండేళ్లుగా పెండిం గ్‌లో ఉన్న వలె ప్రసీ, పల్స్‌పోలియో డబ్బులు వెంటనే చెల్లించాలని, కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా కనీస వేతనం రూ.18వేలు నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారానికి 10న నిర్వహించే చలో హైదరా బాద్‌ను విజయవంతం చేయాలని కోరారు.

రేషన్ బియ్యం పట్టివేత

పట్టుబడిన రేషన్ బియ్యంతో పోలీసులు

మక్తల్, డిసెంబర్ 8 : రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న వాహనాన్ని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై భాగ్యలక్ష్మిరెడ్డి తెలిపారు. శనివారం ఉదయం 5గంటలకు నారాయ ణపేట క్రాస్ రోడ్డు వద్ద మక్తల్ పోలీసులు తనిఖీలు నిర్వ హించగా, బొలెరో వాహనంలో 21 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుబడినట్లు తెలిపారు. వీటి విలువ రూ.42వేలు ఉంటుందని, ఎన్‌ఫోర్స్ మెఇట్ డీటీ గురురాజారావు బియ్యాన్ని పరిశీలించి పీడీఎస్ రైస్‌గా నిర్ధారించారన్నారు. కర్ణాటక రాష్ట్రం రాయచూరు జిల్లా మల్కాపురానికి చెందిన వీరేశ్ ఊ ట్కూర్, మరికల్, కృష్ణా, మాగనూర్, మక్తల్ ప్రాంతాల నుంచి రేషన్ బియ్యాన్ని కొను గోలు చేసి కర్ణాటకకు తరలించి అధిక ధరలకు అమ్ముకుంటున్నట్లు తేలిందన్నారు. పట్టుబడిన వాహనాన్ని మక్తల్ పోలీస్‌స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య

మహ్మదా బాద్, డిసెంబర్ 8 : అనుమానాస్పద స్థితిలో గుర్తు తెలియని వ్యక్తి పెట్రోల్ పోసు కొని నిప్పంటించుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ముందలితండా డాలో చోటు చేసుకున్నది. ఎస్సై శేఖర్‌రెడ్డి కథనం ప్రకారం.. ముందలి తండా సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పం టించుకోవడంతో శరీరం మొత్తం కాలి పోయింది. స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా, వారు వచ్చి అంబులెన్స్‌లో మహబూ బ్‌నగర్ దవాఖానకు తరలిస్తుండగా మార్గమ ధ్యంలో మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసు కొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శేఖర్‌రెడ్డి తెలిపారు.

బైక్ ఢీకొని ఇద్దరికి గాయాలు

మహ్మదా బాద్, డిసెంబర్ 8 : బైక్ ఢీకొని ఇద్దరికి గాయాలైన ఘటన మండలంలోని గాధిర్యాల్ గేట్ సమీపంలో చోటుచేసుకున్నది. స్థానికులు తెలి పిన కథనం ప్రకారం గాధిర్యాల్ గేట్ సమీపంలో ఓ పౌల్ట్రీ ఫాలో బీహార్‌కు చెందిన బొమ్మాళి, ప్రసందిత్ తల్లీ కొడుకులు కిరాణ దుకాణానికి వెళ్లి నడు చుకుంటూ రోడ్డు పక్కన వెళ్తుండగా గాధిర్యాల్ గ్రామానికి చెందిన యువకుడు వేగంగా వచ్చి వారిని ఢీకొట్టాడు. దీంతో తల్లీకుమారుడి కాళ్లు విరిగిపోయాయి. అటుగా వెళ్తున్న పరిగి ఎమ్మెల్యే రాంమ్మోహన్‌రెడ్డి గాయాలైన ఇద్దరిని ఓ ప్రైవేటు వాహనంలో మహ బూబ్‌నగర్ దవా ఖానకు తరలించారు.